కర్నూలు | నంద్యాల
వార్త
11 జూన్ 2025 బుధవారం పేజీలు 4

## క్రీడల్లో రాణిస్తే.. ఉజ్వల భవిష్యత్తు



**కర్నూలు హాస్పిటల్ జూన్ 10 ప్రభాతవార్త:** మంగళవారం రోజున పట్టణంలోని ఎస్.ఏ.పి. క్యాంపులో ఏర్పాటుచేసిన వేసవి బాస్కెట్బాల్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ విచ్చేసి పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. నిత్యం క్రీడల్లో సాధన చేస్తే వాటి ద్వారా వచ్చే ప్రశంస పత్రాలు వలన విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన సెకండ్ ఏపీఎస్పీ కమాండెంట్ దీపిక పాటిల్ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తనకు క్రీడలు అంటే ఎంతో ఇష్టమని అందులో రాణిస్తే నిత్యం ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. బాలుర విభాగంలో ఈగల్ జట్టు గెలుపొందగా బాలికల విభాగంలో లేకర్స్ జట్టు విజయం సాధించింది. బాలుర జట్టులో ద్వితీయ స్థానంలో బుల్స్ సాధించగా బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో హుప్ స్టార్ జట్లు సాధించినట్లు జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ ప్రతినిధులు దాదాభాష, ముస్తాహిర్ భాష తెలిపారు. ఈ కార్యక్రమంలో బాస్కెట్ బాల్ శిక్షకులు పాండురంగారావు , వినయ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం ఇవ్వాలి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లా దేశీయోత్పత్తి 2024-25కు రూ.43,630కోట్లు సాధించగా 2025-26కు రూ.50,711కోట్లకు పెంచేలా బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి కోరారు. మంగళవారం కలెక్టరేట్లో కుములేటివ్ కమిటీ. జిల్లాస్థాయి సమీక్ష కమిటీ సమావేశాన్ని కలెక్టరు నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంకు రీజినల్ మేనేజర్ నరసింహారావు, ఎల్డిఎం రవీంద్రకుమార్, పరిశ్రమలశాఖ జిఎం.జవహర్బాబు, డిఆర్డిఏ పిడి.శ్రీధర్రెడ్డి, ఉద్యానవన అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి మురళీక్రిష్ణ, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఇ సుధాకర్, జిల్లానైపుణ్యశిక్షణ అధికారి శ్రీకాంత్రెడ్డి, మైనార్టీసంక్షేమ అధికారి సబిహాపర్వీన్, సాంఘికసంక్షేమ అధికారి చింతామణి, ఆర్బిఐ ప్రతినిధి పి.నరసింహారావు, నాబార్డు డిడిఎం. అన్ని బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువశాతం తలసరి ఆదాయం మహానంది మండలంలో ఉందని, జిల్లాలోని అన్ని మండలాల్లో తలసరి ఆదాయం పెంచేలా తోడ్పాటు అందించాలన్నారు. రైతులకు సిసిఆర్సి కార్డులు ఇవ్వడం ద్వారా రుణసదుపాయం ఇవ్వడంతో పాటు ఆర్థికసాయం అందజేసే అవకాశము ఉంటుందన్నారు. సిఎం సూర్యఘర్, సిఎం విశ్వకర్మపథకాలకు బ్యాంకర్లు చేయూతను అందించాలని కోరారు. మహానంది మండలంలో సుగంధ అరటిపండ్లు ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారని, ఇతర దేశాలకు ఎగుమతి అయ్యేలా నాబార్డు సాకారం అందించాలని కలెక్టర్ సూచించారు. . అలాగే 2025-26కు సంబంధించిన వార్షిక క్రెడిట్ ప్లాన్ను బ్యాంకర్లతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.




## రైతన్న పొలికేక.. ఏరువాక..!

- రైతన్న కౌగిలి..నాగలి..
- నైరుతి రాక..పవనాల వీచిక..
- వరుణుడి పలకరింపుతో ధరణి పులకింత..
- వ్యవసాయ పనులకు శుభారంభం..
- నేడు ఏరువాక పౌర్ణమి..





"మంత్ర యజ్ఞపరా విప్రా సీయజ్ఞాశ్చ కర్షకా..
గిరి యజ్ఞస్థథా గోపా: ఇజ్యోస్మాభిర్గిరిర్వనే"

అని శ్రీకృష్ణ పరమాత్ముడు గోపాలురకు 'గిరి యజ్ఞం, కర్షకులకు ఏరువాక యజ్ఞంగా, బ్రాహ్మణులు మంత్రజపమే యజ్ఞంలను చేయుదురని తెలుపగా, విష్ణుపురాణం దీనిని ఏరువాక సీతాయజ్ఞమని పేర్కొంటోంది'.. ఏరువాక పండుగ అతి ప్రాచీనమైంది.. పూర్వం శ్రీ కృష్ణదేవరాయలు రైతన్నల కృషిని అభినందించి తగిన రీతిలో రైతులను ప్రోత్సహించినట్లు చరిత్రలు చెబుతున్నాయి.. నాగరికత ఎంతగా ముందుకు సాగినా నాగలి లేనిదే పని జరుగదు..రైతు లేనిదే పూట గడవదు.. అలాంటి వ్యవసాయానికి సంబంధించిన పండుగే ఏరువాక పౌర్ణమి.. దీనినే హలపౌర్ణమి అని కూడా అంటారు..

వైశాఖ మాసం ముగిసి జ్యేష్టం మొదలైన తరువాత వర్షాలు కురవడం మొదలవుతాయి.. ఒక వారం అటూ ఇటూ అయినా కూడా జ్యేష్ట పౌర్ణమి నాటికి తొలకరి పడక మానదు.. భూమి మెత్తబడక మానదు.. అంటే నాగలితో సాగే వ్యవసాయపు పనులకు ఇది శుభారంభం అన్నమాట.. అందుకనే ఈ రోజున ఏరువాక అంటే దుక్కిని ప్రారంభించడం అనే పనిని ప్రారంభిస్తారు..

**కోసిగి, జూన్ 10, ప్రభాతవార్త :** భారతీయ సంస్కృతికి, జీవన విధానానికి వ్యవసాయం మూల స్థంభం లాంటిది.. దానికి తొలి పనిముట్టు నాగలి, ముఖ్య వనరు వర్షం.. ఆ వర్షం కురిసే కాలం మొదలయ్యేప్పుడు రైతులు కృతజ్ఞతతో జరిపే పండుగ కృషిపూర్ణిమ దీనిని హల పూర్ణిమ, ఏరువాక పున్నమి అనే పేర్లతో పిలవబడుతుంది.. ఏరు అంటే నాగలి అని ఏరువాక అంటే దుక్కి ప్రారంభం అని అర్థాలున్నాయి.. వ్యవసాయానికి కావాల్సిన వర్షాన్ని కురిపిస్తాడని భావించే ఇంద్రుని పూజించడం, నాగలిని పూజించి వ్యవసాయ పనులు మొదలు పెట్టడం జ్యేష్ట పూర్ణిమ పర్వదినం విశేషాలు..

**రైతు నేస్తాని(వృషభం)కి ముస్తాబు:**

అన్నదాతలు ఈ పర్వదినాన ఎడ్లు, నాగలి, ఇతర వ్యవసాయ పనిముట్లను పూలు, పసుపు, కుంకుమ, ధూపదీపాలు మొదలైన వాటితో పూజిస్తారు..ముందుగా ఎద్దులను శుభ్రంగా కడిగి వాటి కాళ్లకు గజ్జలు కట్టి చక్కగా అలంకరిస్తారు.. ఊరు ఊరంతా కదిలి అలా ఎద్దులను, నాగళ్లను తీసుకుని పొలాలకు వెళతారు.. అక్కడ పొంగళ్లను పొంగించి దుక్కి దున్నడం ప్రారంభిస్తారు.. భూమాతను వారి ఇష్టదైవాలను మనసారా స్మరించుకుని పంట దిగుబడి బాగా ఉండాలని ప్రార్థిస్తారు.. అంతటా ఏరువాక పున్నమి పండుగలా జరుపుతారు.. జిల్లా వ్యాప్తంగా కర్షకులు కుటుంబాలలో ఏరువాక పౌర్ణమి ఉత్సాహ భరితమైన పండుగ..ఇక ఎద్దులను పూజించే విషయానికి వస్తే తమ కృషికి సాక్షులుగా తమ కష్టాన్ని పంచుకునే నేస్తాలుగా రైతు ముంగిట కనిపిస్తుంటాయి ఎద్దులు..వీటిని కేవలం మూగజీవాలుగా రైతన్న భావించడు.. అందుకే ఏరువాక పౌర్ణమి రోజు తాను ఎంత హుషారుగా పొలం పనులకు వెళతాడో అదే మాదిరిగా ఎద్దులను అలంకరించి తన తోటి కుటుంబసభ్యులుగానే భావిస్తాడు.. భూమిలో చల్లిన ప్రతి గింజా కోటి మొక్కలై వర్ధిల్లాలని, పాడిపంటలతో తమ ముంగిళ్లు మురిసిపోవాలని, అందరూ చల్లగా ఉండాలని నిండు మనస్సుతో ఏరువాకమ్మని కోరుకుంటాడు.. 'దుక్కి గల భూమి, దిక్కుగల మనిషి ఎన్నటికి చెడడు' అని కర్షకులు గట్టిగా నమ్ముతారు.. ఈ రోజు ఎంత అవసరమొచ్చినా ఎవరికి అప్పు ఇవ్వరు..పంటలు బాగా పండాలని, వర్షాలు బాగా కురవాలని సిరి ధాన్యాలతో ఇల్లు నిండాలని నమ్మిన నేల సస్యశ్యామలం కావాలని కోరుకుంటాడు..ఈ రోజులన బండ్లను అలంకరించి..

• వివరాలు 2లో

## ప్రణాళిక యూనిట్ ఆఫీస్ ప్రారంభం

**ఆదోని జూన్ 10 ప్రభాతవార్త :** ఆదోని పట్టణంలో ఆదోని నియోజకవర్గం దార్శనిక కార్యచరణ ప్రణాళిక యూనిట్ (విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్) కార్యాలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే పార్థసారథి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని పట్టణంలో ప్రణాళికలకు సంబంధించి అధికారులు నాయకులు సమావేశాల కోసం ఈ కార్యాలయం ఉంటుందని ప్రజల ఏ సమస్య ఉన్న ఈ కార్యాలయానికి వస్తే నేను అందుబాటులో ఉంటానని అన్నారు అదేవిధంగా హెల్ప్ లైన్ నెంబర్లు కూడా ఈ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్/ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్.రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ సావిత్రి, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## శ్రీశైలం జలాశయం ప్లంజ్పూల్పై వీడియే చిత్రికరణ







**శ్రీశైలంప్రాజెక్టు,జూన్10,ప్రబాతవార్త** శ్రీశైలం రిజర్వయర్ ప్లంజ్పూల్, సిలిండర్లును విశాఖకు చెందిన సిలైన్ ఆఫ్షోర్ డైవింగ్ ప్రవేట్ లిమిటెడ్ కంపెని బృందం 14 మంది శ్రీశైలం జలాశయం వద్దకు చేరుకున్నారు.ఈ బృందం విడియే చిత్రికరణ అత్యాదునిక కెమెరాలతో ప్లంజుపూల్లోతు,వెడల్పు సర్వేను ప్రారంభించారు.ఈ చిత్రి కరణ 12రోజులపాటు కొనసాగడం జరుగుతుంది.గతంలో 2019లో గోవా ఎన్ఐఓ (నేషనల్ ఇన్స్ట్యూట్ ఆఫ ఓషనోగ్రఫీ)నిపుణుల బృందం ప్లంజ్పూల్ లోతుపై అండర్ వాటర్ సర్వే కూడా నిర్వహించడం జరిగింది.అదే విధంగా జాతీయ డ్యాం భద్రతా ఆధారిటి,పలు బృందాలు పలుమార్లు ఆధ్యయనం చేయడం జరిగింది.2009వ సంవత్సరంలో జలాశయం సామర్థ్యంకు మిచ్చి వరద ప్రవాహం రావడంతో ప్లంజ్పూల్ వద్ద ఏర్పడ్డ గొయ్యి మరింత లోతుగా ఏర్పడివుండవచ్చునని నిపుణులు అంచన వేస్తున్నారు.లోతైన గుంత వల్ల డ్యాం పునాదులకు ఏమైన ప్రమాదం ఏర్పడుతుందఅన్న కోణంలో కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది.ఈ నిపుణుల బృందాలు ప్రభుత్వంకు ఇచ్చే నివేదిక ఆధారంగా డ్యాంకు ఎటువంటి మరమత్తులు చేప్పట్టాల అనే విషయంపై కూడా జలవనరులశాఖ ఉన్నాతాధికారులు సమయత్తం అవుతున్నారు.ఏపి ప్రభుత్వం జాతీయ డ్యాం సేఫ్టి ఆధారిటి హెచ్చరికలతో శ్రీశైలం డ్యాం రక్షణ,మరమత్తు పనులకు టెండర్ల ఉత్తర్వులు జారిచేస్తు ఇప్పటికే రూ.25.65 కొట్ల నిధులను మంజూరు చేస్తు ఉత్తర్వులను జారి చేయడం జరిగింది.

## తొలి ఏడాదిలోనే 70 శాతం అమలు

**: జిల్లా టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి**

**కర్నూలు హాస్పిటల్ జూన్ 10 ప్రభాతవార్త:**



రాష్ట్రంలో తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రజలకు ఇచ్చిన హామీలలో 70 శాతం నెరవేర్చడం జరిగిందని.. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తాను అధికారం చేపట్టిన తరువాత ఏడాదిలో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడించారు. ఈరోజు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్ల మేరకు రుణం ఓపెన్ అని.. ఏడాదికి సుమారు 60 కోట్ల వడ్డీ అసలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని.. దీనికి తోడు రూ. 1.40 లక్షల కోట్ల బకాయిలు పెట్టి పోయారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.. ఈ విధంగా జగన్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా దివాలా తీసి ఉన్న పరిస్థితుల్లో అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం తన అనుభవం ప్రతిష్ట కఠోర కష్టంతో తొలి ఏడాదిలోనే 700 కు పైగా అభివృద్ధి.. సంక్షేమ పథకాలను అమలు చేసిందని ఈ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వము హామీలు అమలు చేయలేదని ఆయన తెలిపారు.

## తల్లికి వందనం.. పొరపాట్లు సహజం..!

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని ఈ నెల 12 గానీ 14వ తేదిన గానీ అమలుకు శ్రీకారం చుట్టింది.. కుటుంబంలో చదివే పిల్లలు ఎంత మంది ఉంటే అంతమంది పిల్లలకు ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పన అందించే విధంగా చర్యలు తీసుకుంది..అయితే ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించనున్న తల్లికి వందనం పథకం గందరగోళానికి దారి తీసింది.ఇందుకు కారణం ఈ పథకం విద్యార్థుల జాబితాలో తప్పులు, పొరపాట్లు దొరిలినట్లు తెలుస్తోంది..



- గందరగోళంగా తల్లికి వందనం పథకం..

**కోసిగి, జూన్ 10, ప్రభాతవార్త :** గత వైసిపి ప్రభుత్వం చివరి సంవత్సరంలో అర్హులైన విద్యార్థుల తల్లులకు ఈ పథకం అమలు చేయలేదు.. దీని వల్ల ఒక విద్యా సంవత్సరం విద్యార్థులు ఈ పథకం సొమ్మును కోల్పోయారు..ఈ పథకానికి ఒక ఏడాది బ్రేక్ పడింది..కొత్తగా అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదివితే అంత మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద రూ. 15 వేలు ఇస్తామని ప్రకటించింది.. అందువల్ల చాలా మంది విద్యార్థులు అంటే (పాతవారు కాకుండా) ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు.. అయితే అధికారులు తొందరపాటు చర్యల కారణమేమో తెలియదు కానీ తల్లికి వందనం పథకం కింద సచివాలయాలకు వచ్చిన జాబితాలో తప్పుల తడకలు చోటు చేసుకోవడంతో గందరగోళ పరిస్థితుల నెలకున్నట్లుతెలుస్తోంది...తల్లుల పేరు స్థానంలో విద్యార్థుల పేర్లు రావడం విస్మయానికి గురి చేస్తోంది.. ఎన్పిసిఐ లింక్ కాలేదని ఇన్ యాక్టివ్ జాబితాలను ముందుగా అధికారులు సచివాలయాలకు పంపించారు..అయితే గతంలో తల్లికి వందనం పథకం పొందిన తల్లుల పేర్లు స్థానంలో వారి పిల్లల పేర్లుతల్లుల కింద రావడం గందరగోళానికి దారి తీసింది..పిల్లల పేర్లు తల్లుల స్థానంలో రావడంతో తల్లులకు రావల్సిన తల్లికి వందనం సొమ్ము వస్తుందో రాదోనన్న ఆందోళనలో చాలా మంది తల్లులు ఉన్నట్లు తెలుస్తోంది.. దీనికి పరిష్కారం ఏమిటని ఈ సమస్యకు గురైన తల్లులు సచివాలయాలు చుట్టూ తిరుగుతున్నప్పటికీ పరిష్కారం లభించట్లేదు.. ఈ నెల 12వ తేదిన లేదా 14వ తేదిన ఈ పథకం కింద ఎంతో మంది తల్లులకు లబ్ది చేకూరనుంది..ఇలాంటి తరుణంలో సచివాలయ సిబ్బంది కూడా ఏమి చేయాలో పాలు పోక తలలు పట్టుకుంటున్నారు.. దీనిపై ప్రభుత్వం స్పందించితల్లికి వందనం పథకంలో అర్హుల జాబితాలో దొర్లిన తప్పులు, పొరపాట్లను సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని, లేదంటే చాలామంది తల్లులుఈ పథకాననికి దూరమయ్యే ప్రమాదం ఉందని తెలుస్తోంది..

## పనితీరు.. ఏలా ఉంది..!?

- ఏడాది కాలంలో సమస్యలు పరిష్కారం అయ్యాయా..!?
- నియోజకవర్గంలో పర్యటిస్తున్నారా..?
- కార్యకర్తల బాగోగులు పట్టించుకుంటున్నారా..?
- ఎమ్మెల్యేల పనితీరుపై ప్రభుత్వ సర్వే..!
- పనితీరు ఆధారంగా ర్యాంకులు
- ఎమ్మిగనూరు ప్రజాప్రతినిధి స్థానమెక్కడో..?
- మొదటి ర్యాంకుల్లో ఉంటారా..ఆఖరి స్థానాల్లో నిలుస్తారా..?
- కూటమిలో మొదలైన ర్యాంకుల గుబులు



మీ నియోజకర్గ ఎమ్మెల్యే అందుబాటులో ఉంటున్నారా..? బాగా పని చేస్తున్నారా..? చేస్తే ఒకటి నొక్కండి.. లేదంటే రెండు నొక్కండంటూ ఇటీవల ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల పనితీరుపై ప్రభుత్వం సర్వే మొదలు పెట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూరైన నేపథ్యంలో ఎమ్మెల్యే పాలనపై ప్రజాభిప్రాయసేకరణకు శ్రీకారం చుట్టింది. సర్వే ఆధారంగా వారికి ర్యాంకులు ఇవ్వనుంది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని కూటమి నాయకులకు ఏ ర్యాంకులు వస్తాయో అని ప్రజలు ఆత్రుతుగా ఎదురుచూస్తున్నారు. ప్రజా సమస్యలపై స్పందించేవారే ప్రథమ వరుసలో ఉంటారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారు.

**ఎమ్మిగనూరు, జూన్ 10 ప్రభాతవార్త:** మహానాడు పూర్తయిన తర్వాత ప్రజా ప్రతినిధులకు ర్యాంకులు ప్రకటించే అవకాశం ఉంది. కూగమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి కావడంతో ఈనేపథ్యంలో నియోజకవర్గాల్లో పార్టీ ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారా..? వారి సమస్యలపై స్పందిస్తున్నారా..? తదితర అంశాలపై ప్రభుత్వం ఐవీఆర్ ఎస్ సర్వే చేపట్టింది. అన్ని నియోజకవర్గాల్లోని ప్రజలకు ఫోన్ చేసి ఆయా ప్రాంత ఎమ్మెల్యేలు ఎలా చేస్తున్నారు..? ప్రజలతో మమేకమవుతున్నారా తదితర పలు ప్రశ్నలను సంధిస్తున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ నివేదికలను ప్రభుత్వానికి అందజేస్తోంది. ఈ గణాంకాల ద్వారా ప్రజాప్రతినిధులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ర్యాంకులు ఇవ్వనున్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యే తనకే మొదటి స్థానం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**– ఎలా పనిచేస్తున్నారు..?**

ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. మీ ప్రాంత ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది..? మీ సమస్యలపై స్పందిస్తున్నారా..? అందుబాటులో ఉంటున్నారా..? ప్రధాన సమస్యలను పరిష్కరించారా..? ప్రజలతో మమేకమవుతున్నారా..? ఇలా ప్రశ్నలను సంధించి సమాధానాలు తెలుసుకుంటున్నారు. దాదాపు పది నుంచి 15 ప్రశ్నలను అడిగి వారి సమాధానాలను రికార్డు చేస్తున్నారు. దీని ఆధార ంగా అసలు ప్రజా ప్రతినిధులు పనిచేస్తున్నారా..? లేదా అనే విషయం తెలుసుకుంటున్నారు.

**– పనితీరుపై ఎంక్వైరీ..!**

ప్రభుత్వ ఐవీఆర్ఎస్ కాల్స్తో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కన్సల్టెన్సీ సైతం ఈ బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది. ఆ ఏజెన్సీ ప్రతినిధులు సైతం ప్రజలకు ఫోన్లు చేసి ప్రజాప్రతినిధులు పనితీరుపై వాకబు చేస్తున్నారు. మరి కొంతమంది ప్రత్యక్షంగా ప్రజల్లో తిరుగుతూ ఎమ్మెల్యే పని తీరుపై ఎంక్వైరీ చేస్తున్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారా అనే అంశాలతో పాటు కార్యకర్తలను అందుబాటులో ఉంటున్నారా..? వారి మంచి చెడులు పట్టించుకుంటున్నారా..? అనే విషయాలపై సైతం ఫోకస్ పెట్టినట్లు సమాచారం. పోస్టుల్లో న్యాయం చేశారా..? సర్వేలో ముఖ్యంగా కార్యకర్తల కష్ట సుఖాలను సైతం తెలుసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో ప్రజా ప్రతినిధులు ద్వితీయశ్రేణి నాయకులతో..

• వివరాలు 2లో

## నేడు పట్టణంలో ఇన్నర్ రింగ్ రోడ్డుకు.. భూమిపూజ

: ముఖ్య అతిధుగా హాజరవుతన్న ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి
: పట్టణ అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం
: రాజావీదికి మళ్లీ పూర్వవైభవం తెస్తున్న ఎంఎల్ఏ
: మున్సిపల్ కమీషనర్ రమేష్బాబు రాకతో పట్టణ అభివృద్ధికి కృషి

**ఆత్మకూరు,జూన్10,ప్రభాతవార్త:** పట్టణ అభివృద్ధిలో భాగంగా నేడు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి రాజావీదికి మళ్లీ పూర్వవైభవం తీసుకవచ్చేందుకు కేజిరోడ్డు నుంచి నంద్యాల టర్నింగ్ వరకు ఇన్నర్రింగు రోడ్డుకు భూమి పూజ నిర్వహించేందుకు ముఖ్య అతిధిగా హాజరవుతున్నారు. పట్టణాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఇన్నర్ రింగురోడ్డు ఏర్పాటు చేయడంపై పలువురు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయలు కల్పించే దిశగా మున్సిపల్ కమీషనర్ రమేష్బాబు విధి నిర్వహణలో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పిస్తూ నేడు ఇన్నర్ రింగురోడ్డు భూమి పూజ పనులను తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని కేజి రోడ్డుపై ప్రారంభించనున్నారు. అనంతరం హిందు స్మశాన వాటిక ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. పలు అభివృద్ధి పనులకు ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి శ్రీకారం చుట్టారు.



# రైతన్న పొలికేక..ఏరువాక..!

**(మొదటి పేజీ తరువాయి ) :** టెంకాయలు సమర్పించి మంగళవాద్యాలతో ఊరేగిస్తారు.. కొన్ని ప్రాంతాల్లో కాడికి ఓ వైపు ఎద్దును కట్టి మరోవైపు కాడిని భూజాన వేసుకుని భూమిని దున్నే ఆచారం ఉంది. బియ్యం, బెల్లంతో వండిన పులగాన్ని ఇంద్రుడికి నైవేద్యం పెడుతారు.. ఎడ్లను పరుగెత్తిస్తూ పందేలకు దిగుతారు..జానపద సాహిత్యంలో ఏరువాకపైన ఎన్నో పాటలు ప్రచారంలో ఉన్నాయి..రోజులు మారాయి సినిమాలో కొనరాజు రాసిన 'ఏరువాక సాగారో రన్నోసిన్నన్న..నీ కష్టమంతా తీరెనురో అన్నో సిన్నన్న'.. అలాగే ఈ మట్టిలోనే పుట్టాము..ఈ మట్టిలోనే పెరిగాము..ఈ మట్టిని మించిన దైవం మట్టే కదురా..ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సాహిత్యాలు ఉన్నాయి..

**నాగలికి స్వస్తి..ట్రాక్టర్లు జాస్తీ :**

గతంలో రైతులు అశ్వనీ, భరణి కార్తెలలో కురిసె వర్షాలకు ఎద్దులతో భూమిని విత్తు విత్తేందుకు అనుకూలంగా తయారు చేసుకునేవారు.. ఈ సంవత్సరంలో కూడా ఈ కార్తెలలో వర్షాలు కురిసినందున భూమిని ఎద్దులతో, ట్రాక్టర్లతో దుక్కులు దున్ని భూమిలో విత్తేందుకు సిద్ధం చేసుకున్నారు.. గతంలో 80 శాతం నుండి 90 శాతం వరకు రైతులు ఎద్దులతో దుక్కులు దున్ని విత్తడానికి తయారు చేసుకునేవారు..కాగా ప్రస్తుతం వ్యవసాయంలో రైతులు ఎద్దులతో కాకుండా ట్రాక్టర్లతో భూమిని దున్నుతున్నారు..10–20 శాతం రైతులు మాత్రమే ఎద్దులతో వ్యవసాయం చేస్తున్నారు.దీనికి కారణం యువరైతులు కాడి పట్టి సేద్యం చేసే ఓపిక లేదు.. ముఖ్యంగా ఎద్దులు జత రూ.80వేల నుండి రూ.లక్ష వరకు ధర పెరిగాయి.. అంతేకాక ఈ ఎద్దులకు అవసరమైన పశుగ్రాసం ఒక ట్రాక్టర్‌కు రూ.10వేలు పలుకుతోంది.. మరీ ముఖ్యంగా నాగలి, గుంటక, గొర్రు తయారు చేసుకోవాలంటే వేలల్లో ఖర్చువుతోంది..దీంతో యువరైతులు ఎద్దులతో సేద్యం చేసే ఓపిక లేక వ్యవసాయాన్ని వదలి ట్రాక్టర్లలతో భూమిని తయారు చేసుకుంటున్నారు..ఒకప్పుడు ప్రతి సంవత్సరం కనిపించే ఈ సంప్రదాయ పండుగ ఇప్పుడు మెల్లమెల్లగా కనుమరుగవుతోంది..

## ప్రజాప్రతినిధి పనితీరు ఏలా ఉంది..?

**(మొదటి పేజీ తరువాయి ) :** పాటు, కార్యకర్తల సమస్యలపై ఎంతమేర స్పందిస్తున్నారు. వారికి పోస్టులు మంజూరు చేయించడంలో ఎంత కృషి చేశారు..? ఎంతమందికి పోస్టులు వచ్చాయి.? ఎంతమంది పేర్ల జాబితాను అధిష్టానానికి ఇచ్చారు..? కొందరికైనా న్యాయం జరిగిందా..? అసంతృప్తిలో ఎంతమంది ఉన్నారు..? వారి విషయంలో ఏం నిర్ణయం తీసుకున్నారు..? ఎమ్మెల్యేలపై కార్యకర్తలు గుర్రుగా ఉన్నారా..? ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యకలాపాలకు పాల్పడుతున్నారా..? వటి అంశాలపై సైతం ఆరా తీస్తున్నట్లు సమాచారం.

**–ఎమ్మిగనూరు నియోజకవర్గానికి ఏ ర్యాంకో..?**

జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాల్లోని ఎమ్మిగనూరు నియోజకవర్గానికి ప్రభుత్వం ప్రకటించే ర్యాంకుల్లో ప్రజా ప్రతినిధికి ఏ ర్యాంకు దక్కుతాయోనని ప్రజలు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అగ్రస్థానంలో ఉంటారా..? చివరి స్థానం ఉంటారా..? అని తీవ్ర చర్చ సాగుతోంది. ఎందుకంటే పార్టీనే నమ్ముకుని ఏళ్ల తరబడి కష్ట పడిన నాయకులను కాదని వైసిపి పార్టీ నుంచి వారికే ప్రాధన్యత ఇవ్వడంతో కొంత మంది పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు గుర్రుగా ఉన్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఐవీఆర్‌ఎస్ కాల్స్‌కు ఎమ్మిగనూరు నియోజవర్గ ప్రజలు ప్రజా ప్రతినిధి పనితీరు కంటే ప్రజా ప్రతినిధి పేరుతో ఓ వ్యాపార వేత్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యకలాపాలకు పాల్పడుతున్న సంఘటలనపై ఫీర్యాదు చేసినట్లు సమాచారం. అంతే కాకుండా పార్టీనే నమ్ముకున్న పార్టీ సీనియర్ నాయకుడు వార్డు కౌన్సిలర్ ఈ మధ్య కాలంలోనే పార్టీకి రాజీనామా చేయడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. దీంతో అటువంటి వారికి ప్రజలు ఏ ర్యాంకు ఇచ్చారో జాబితాలు వచ్చే వరకు తెలియదు. ఏడాది పరిపానలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకొస్తున్న మార్పులు, వస్తున్న ర్యాంకుల ఆధారంగా భవిష్యత్తులో ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యత ఉండే అవకాశం కనిపిస్తోందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## పారదర్శకంగా సమగ్ర భూసర్వే

**రు ద్రవరం, జూన్ 10, ప్రభాతవార్త:**



పారదర్శకంగా సమగ్రభూసర్వే నిర్వహిస్తున్నట్లు విఆర్‌ఓ పుల్లయ్య తెలిపారు. మంగళవారం సమగ్ర భూసర్వేలో భాగంగా ఆర్.నాగులవరం గ్రామ పొలిమేరలో ఉన్న భూములకు సర్వే నిర్వహించారు. సంబంధిత రైతులకు ముందురోజు నోటీసులు జారీచేసి వారి సమక్షంలో హద్దులు చూపించి వాటి దగ్గర సర్వే చేసి రైతుల దగ్గరి నుంచి భూమికి సంబంధించిన పత్రాలు తీసుకుని సమగ్రభూసర్వే నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందిలేకుండ రీసర్వే నిర్వహిస్తున్నామన్నారు. రైతులు సర్వేకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు రఫీ, జ్యోతి, విఆర్‌ఓ ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ కనబరిచిన దూదేకుల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు




**చాగలమర్రి, జూన్ 10, ప్రభాతవార్త:**

చాగలమర్రి మండలంలోని దూదేకుల కమిటీ అధ్వర్యంలో పదవతరగతిలో ప్రతిభ కనబరిచిన దూదేకుల విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ గౌరవ అధ్యక్షులు రంగయ్య, మండల అధ్యక్షులు లాలయ్య, ప్రధానకార్యదర్శి బ్రహ్మయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి బెల్లంకొండ ఇమాములు, కోశాధికారి నాగశేషులు, చిన్నపీరయ్య, యూత్ నాయకులు డిఎం.బాస, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రోత్సాహకబహుమతులను అందజేశారు. మొదటిబహుమతి డిపి.షఫీవుల్లాకు రూ.5వేలు, రెండవబహుమతి కె.సింధూరికి రూ.4వేలు, మూడవబహుమతి బి.యశ్వంత్‌కు రూ.3వేలు, నాలుగవ బహుమతి రూ. 2వేలు, ఐదవబహుమతి రూ.1000 దాతలు గగ్గటూరిపాపయ్య, బి.ఇమాములు, బి.రంగయ్య, గడేకారిదస్తగిరి, గొట్లూరుకాశీంలు అందజేసి సన్మానపత్రంతో పాటు జ్ఞాపికలను ప్రదానం చేశారు. విశిష్టఅతిథులుగా రాష్ట్ర దూదేకుల సంఘం గౌరవాధ్యక్షులు డా.బాబన్, నంద్యాల జిల్లా అధ్యక్షులు వాసవిదస్తగిరి, జిల్లా ఉపాధ్య క్షులు కాశీంవలి, కడప జిల్లా దూదేకుల నాయకులు మున్నూరు అక్బర్, బాబయ్య, బషీర్, హుస్సేన్, టీచర్ కన్నయ్య, ఉయ్యాలవాడ దూదేకుల బాబు, పాల్గొన్నారు.

## దళితులకు భూ పంపిణీ చేయాలి

**– ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల డిమాండ్**

**ఆదోనిలీగల్, జూన్10, ప్రభాతవార్త;**



వ్యవసాయంపై ఆధారపడి దళిత, బడుగు, బలహీనవర్గాల వారికి కే ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భూ పంపిణీ చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొత్తూరు గంగన్న, సీపీఐ ఆదోని మండల కార్యదరి ్శ కల్లుబావిరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ శివరాములను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధి దేశ సంపదకు మూలమైన వ్యవసాయ కార్మికు పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర కేంద్ర చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు రోజు వేతనం రూ.700 ఇవ్వాలని, కనీసం 200 రోజులు పని కల్పించాలన్నారు. వ్యవసాయ కార్మికులందరికీ 55 సంవత్స రాలు పైబడిన వారికి కనీసం 10 వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎతు ్తన ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మదిర ఎల్లప్ప, వడ్డే సత్యనారాయణ, మునిస్వామి, బెల్దోణ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## మాతాశిశు, కిశోరబాలికలకు రాష్ట్రప్రభుత్వం రక్షణ భరోసా

**–ఎంఎస్.అన్స ర్‌బాష**



**చాగలమర్రి, జూన్ 10, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని మాతాశిశు కిశోరబాలికలకు భద్రత కల్పిస్తూ రక్షణ భరోసాగా కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని టిడిపి రాష్ట్రమైనార్టీ ఉపాధ్యక్షులు ఎంఎస్. అన్స ర్‌బాష అన్నారు. మండలకేంద్రమైన చాగలమర్రిలోని వాసవీజూనియర్ కళాశాలలో మంగళవారం ఏర్పాటుచేసిన యువతకు మెలకువలు కార్యక్రమానిఇకి ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంఎస్.అన్స ర్‌బాష మాట్లాడుతూ మహిళలు, కిశోరబాలికలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో శక్తియాప్ ఆన్ చేసుకోవాలన్నారు. శక్తియాప్ ద్వారా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునే అవకాశముందన్నారు. వారి ప్రయాణాలపై పోలీసు శాఖ నిఘా పెడుతుందన్నారు. ప్రతి మహిళ, విద్యార్థిని తప్పనిసరిగా శక్తియాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని రాష్ట్రపోలీసుశాఖ పిలుపునిచ్చిందన్నారు. మాతాశిశుసంరక్షణ, కిశోరబాలికలకు ఐసిడిఎస్ అధికారిణులు ఇచ్చే సూచనలు తప్పక పాటించాలని సూచించారు. పోషకవిలువలు కలిగిన ఆహారం తీసుకుంటూ క్రీడలతో శారీరక మానసిక ధృఢత ్వం కలిగి ఉండాలని ఎంఎస్.అన్స ర్‌బాష తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తేజేశ్వరి, సూపర్‌వైజర్ సుశీల, టిడపి నాయకులు మౌలాలి, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఎమ్ఎల్‌హెచ్‌పిలు, మహిళా పోలీసులు, స్వయంసహాయక గ్రామ మండల ఐక్య సంఘ లీటర్లు, అంగన్‌వాడీ టీచర్లు, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన కిషోరవికాస కార్యక్రమాలు



**చాగలమర్రి, జూన్ 10, ప్రభాతవార్త:**

కే ంద్ర రాష్ట్రప్రభుత్వాల అదేశాలమేరకు సమగ్రమాతాశిశు అభివృద్ధి సంస్థ ద్వారా ఐసిడిఎస్ మండల సూపర్‌వైజర్ సుశీల ఆధ్వర్యంలో చేపట్టిన కిషోర వికాస వేసవి సెలవుల కార్యక్రమాలు మంగళవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మండల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ ప్రాజెక్టు సిడిపిఓ తేజేశ్వరి మాట్లాడుతూ 11సంవత్స రాల నుంచి 18సంవత్స రాల లోపు బాలబాలికలకు, కౌమారబాలికలకు శారీరక వ్యాయామం, క్రీడలు అవసరమన్నారు. క్రీడలతో శారీరక మానసిక ధృఢత్వం కలిగి ఉంటారన్నారు. క్రీడలు ఆడటానికి, వ్యాయామం చేసేందుకు తల్లిదండ్రులతో పాటు తోబుట్టువులు కూడ సహకారం అందించాలన్నారు. క్రీడలపై ఆసక్తి కలిగేలా తల్లిదండ్రులు ప్రోత్సా హం అందించాలని తేజేశ్వరి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, మహిళాసంరక్షణ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ దండోరా సీనియర్ నాయకుడు అకస్మిక మృతి

**శ్రీశైలంప్రాజెకు ్ట, జూన్10, ప్రభాతవార్త:**



నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం,శ్రీశైలం మండలం మాదిగ దండోరా సీనియర్ నాయకుడు బుదాల ప్రేమ్‌కుమార్ మంగళవారంనాడు గుండేపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు.మరణ వార్తను తెలుసుకున్న స్థానిక దండోరా నాయకులు,అబిమానులు అక్కడికి చేరుకోని పూలమాలలతో నివాళలు అర్పించి వారి కుటుంబంకు ప్రగాడ సానుభూతిని తెలిపారు.అదే విధంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని కొరుకోవడం జరిగింది.అయన మరణం మాదిగ దండోరా భవిష్యత్తుకు తీరనిలోటుని పేర్కొన్నారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉధ్యమ ప్రారంభ దశ నుండి అలుపెరుగని పోరాటం చేయడం జరిగిందన్నారు.ఎం.ఆర్.పి.ఎస్. వ్యవస్థపాక ఆధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఇచ్చిన ప్రతి పిలుపుకు ముందుడి ఉద్యమాన్ని తమ వంతుగా నడపడం జరిగిందన్నారు.ఎ.బి.సి.డి వర్గికరణ చేసి దళిత జాతిలో ఉన్న 59 ఉపకులాలకు న్యాయం జరగాలనే నినాదంతో పనిచేసి మాదిగజాతి యావత్తును మెలుకోలుపు చేయడం జరిగిందన్నారు.

## గుండెపోటుతో మృతిచెందిన జనసైనికునికి ఆర్థికసాయం

**నంద్యాల, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:**



నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండలం గుంతకందాల గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త సురేంద్ర గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం సమాజ ేవకుడు బ్లడ్ అచ్చు నంద్యాల టిడిపి జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్‌కు తెలియ జేశారు. వెంటనే సుధాకర్ స్పందించి మంగళవారం గుంత కందాల గ్రామానికి చేరు కుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.25వేల ఆర్థికసాయం అందజేశారు. భవిష్యత్‌లో ఏ సమస్య వచ్చినా కుటుంబానికి అండగా ఉంటామని సుధాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పబ్బుతిరవి, సందీప్, మార్థిన్ అశోక్, ఎర్రసానిమహేష్, మహానంది మండల నాయకులు మారెడ్డి రామయ్య, మల్లికార్జున, వీరమహిళలు, ప్రవళిక, సుకన్న, గుంతకందాల జనసేన నాయకులు మల్లికార్జున, తేజ,చంద్రనాయక్, నవీన్ మల్లినాయక్, జగదీష్, వంశీ, విజయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీసీసీ ఛీఫ్ పర్యటనను విజయవంతం చేయండి

**కొత్తపల్లె, జూన్ 10, ప్రభాతవార్తః**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల నంద్యాల జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి సికిందర్, జిల్లా బిసిసెల్ అధ్యక్షుడు ఎం. పి. మద్దిలేటి, మండల అధ్యక్షుడు షేక్ అతావుల్లాలు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 12న ఆమె నంద్యాల జిల్లా పర్యటనకు వస్తున్నారని తెలిపారు. ఇందులో ప్రజా సమస్యలపై చర్చనిర్వహిస్తారన్నారు. ప్రతిఒక్కరు ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.


## శ్రీశైలక్షేత్రంలో లక్ష కుంకుమార్చన

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్10, ప్రభాతవార్త**

పౌర్ణమి ఘడియలు మంగళవారంనాడు ఉదయం రావడంతో శ్రీఅమ్మవారికి లక్షకుంకుమార ్చన జరిపించబడింది.ఈ లక్ష కుంకుమార్చనలో భక్తులు పరోక్ష సేవగా పాల్గొనే అవకాశం కూడా కల్పించబడింది.కాగా మొత్తం 18 మంది భక్తులు పరోక్షసేవగా ఈ కుంకుమార్చనను జరుపుకున్నారు.ఇందులో తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక,తమిళనాడు,మహారాష్ట్ర,తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పూజలను నిర్వహించుకోవడం జరిగింది.లక్షకుంకుమార్చనలో ముందుగా పూజసంకల్పం పఠించబడింది.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజను నిర్వహించడం జరిగింది.అనంతరం లక్షకుంకుమార్చన జరిపించబడింది.కాగా మంగళకరమైన ద్రవ్యాలలో కుంకుమకు ఎంతో ప్రాధాన్యం ఉందని,ఈ కుంకుమ ద్రవ్యముతో అమ్మవారిని అర్చించడం విశేష ఫలదాయకమని పండితులు పేర్కంటున్నారు.కాగా శ్రీశైలక్షేత్రానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా ఆర్జితసేవలను పరోక్షంగా జరిపించుకునేందుకువీలుగా దేవస్థానం ఈ ఆర్జితపరోక్షసేవను నిర్వహిస్తోంది.ఈ పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.1,116/–లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది.భక్తులు సేవారుసుమును డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.శ్రీశైలదేవస్థానం.ఓఆర్‌జి లేదా ఏపి టెంపుల్స్.ఓపి.గోఓవి.ఇన్ ద్వారా చెల్లింపు చేయవచ్చు.ఇతర వివరములకు దేవస్థానం సమాచార కే ంద్రం పోన్ నెంబర్లు 8333901351/52/53 లను సంప్రదించవచ్చును.

## పత్తికొండ మార్కెట్‌యార్డ్ కమిటీ వైస్ ఛైర్మెన్‌గా నాగేశ్వరరెడ్డి ప్రమాణస్వీకారం

**– పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుకు కృతజ్ఞతలు తెలిపిన వైస్ ఛైర్మెన్‌గా నాగేశ్వరరెడ్డి..**



**వెల్దుర్తి, జూన్10, ప్రభాతవార్త:**

పత్తికొండ మార్కెట్‌యార్డ్ కమిటీ వైస్ ఛైర్మెన్‌గా వెల్దుర్తి మండలం పుల్లగుమ్మి గ్రామానికి చెందిన మురసాని నాగేశ్వరరెడ్డి పత్తికొండలో ప్రమాణస్వీకారం చేశారు.పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు,అధికారుల సమక్షంలో ఛైర్మెన్‌గా ఆలంకొండ నబిసాహెబ్,వైస్ ఛైర్మెన్‌గా మురసాని నాగేశ్వరరెడ్డిలు ప్రమాణస్వీకారం చేశారు.ఎన్నికైన ఛైర్మెన్,వైస్ ఛైర్మెన్‌లు పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.వారి అనుచరులు కొత్తగా ఎన్నికైన వారికి శాలువ,పూలమాలలతో సన్మానించారు.తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నాగేశ్వరరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీశైల గిరి ప్రదక్షిణ



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్10, ప్రభాతవార్త:**

శ్రీశైలక్షేత్రంలో మంగళవారంనాడు సాయంకాలం పౌర్ణమి ఘడియలు ఉండడంతో దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమం సంప్రదాయబద్దంగా నిర్వహించడం జరిగింది.శ్రీస్వామిఅమ్మవార్ల మహమంగళహారతుల అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్స వమూర్తులను పల్లకీలో వేంచేపు చేయించి ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి.తరువాత శ్రీస్వామి అమ్మవార్ల పల్లకీ ఉరేగింపుతో శ్రీశైల గిరిప్రదక్షిణ ప్రారంబం కావడం జరిగింది.ఆలయ మహద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధర మండపం,అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరబద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయదారి మీదుగా తదితర ప్రాంతాలను కలియ తిరిగి అనంతరం శ్రీగిరిప్రదక్షిణ ముగిసింది.అదే విధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరిగింది.గిరిప్రదక్షిణ అనంతరం భక్తులందరికి శ్రీస్వామివార్ల దర్శనం కల్పించబడింది. శ్రీగిరి ప్రదక్షిణలో శ్రీశైలందేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు, అదికారులు, అర ్చకస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## రెడ్‌బుక్ రాజ్యాంగం నశించాలని నంద్యాలలో మహిళల నిరసన



**నంద్యాల, జూన్ 10. ప్రభాతవార్త ప్రతినిధి:**

రెడ్‌బుక్ రాజ్యాంగం నశించాలని నిరసన గళం వినిపిస్తూ నంద్యాలలో వైకాపా మహిళలు మంగళవారంఒ కదొ తొక్కారు. నీతులు చెప్పిన ఉపముఖ్యమంత్రి వపన్‌కళ్యాణ్ ఎక్కడా అని ప్రశ్నించారు. నంద్యాలలోని బొమ్మలసత్రంలో ఉన్న భారతరాజ్యాంగ నిర్మాత డా.బిఆర్,అంబేద్కర్ విగ్రహం వద్ద వైకాపా మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రెడ్‌బుక్ రాజ్యాంగం వద్దు–అంబేద్కర్ రాజ్యాంగం ముద్దు అంటూ నినాదాలు చేశారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం తీరు మార్చుకోకుంటే రానున్న రోజుల్లో రాష్ట్రంలోని గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## షైనింగ్ స్టార్స్ అవార్డు పొందిన విద్యార్థినికి సన్మానం

**– చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం ; కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ సంగటి దేవదానం**



**ఆదోనిలీగల్, జూన్10, ప్రభాతవార్త;**

రాష్ట్ర మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, ఎమ్మెల్యే గౌరు చరితా, డీఈఓ, ఆర్‌ఐఓ చేతులమీదుగా షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డును అందుకున్న ఉమ్మి ఐమాన్ సెకండ్ ఇయర్ ఫిజియోథెరపి విద్యార్థిని (988 మార్కులు)ను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ సంగటి దేవదానం మంగళవారం అభినందించారు. ఈ మేరకు స్థా ్థనిక కళాశాలలో విద్యార్థినిని సన్మానించి అభి నందించారు. షైనింగ్ స్టార్ ్స అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా.అబ్దుల్‌ఖలిక్, డా.సలోమి, ప్రీతి, స్రవంతి, ప్రవీణ్‌కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దినకర్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## టోపుల ఎల్లమ్మ అమ్మవారికి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పూజలు

**వెల్దుర్తి, జూన్10, ప్రభాతవార్త:**



మండలంలోని యాదరాళ్ల గ్రామ సమీపంలోని టోపుల ఎల్లమ్మ అమ్మవారి బోణాల పండుగను మంగళవారం గ్రామపెద్దలు, ప్రజలు, భక్తులతో కలిసి నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి, బూర్గల సర్పంచ్ భువనేశ్వరమ్మతో కలిసి హాజర య్యారు.ఆలయ లాంఛనాలతో మాజీ ఎమ్మెల్యేకు సా ్వగతం పలికారు. అనంతరం ఆమె టోపుల ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.సకాలంలో వానలు కురిసి రైతులంతా సుఖసంతోషాలతో జీవనం సాగించాలని పంటలు బాగా పండాలని ఆ అమ్మవారిని ప్రార్థించినట్లు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి తెలిపారు.

## సీనియర్ జర్నలిస్ట్ అరెస్ట్ దారుణం

**– వైఎస్సా ర్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి**

**ఆదోనిలీగల్, జూన్10, ప్రభాతవార్త;**

సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు దారుణమని, ఈ చర్యను తాము ఖండిస్తున్నామని వైఎస్సా ర్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయం వద్ద మాట్లాడుతూ సాక్షి డిబేట్‌లో కృష్ణంరాజు మాట్లాడిన మాటలకు తనకు సంబంధం లేదని అది వారి వ్యక్తిగతం అని శ్రీనివాసరావు వివరణ ఇస్తున్నా కక్ష్య సాధింపు చరయగా ఆయనను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం అక్రమమన్నారు. సమాజంలో స్త్రీలను గౌరవించడం మన బాధ్యత అని, కొన్ని సందర్భాల్లో చాలామంది మేధావులు సైతం ఇటువంటి వ్యాఖ్యలు చేయడం మనం ఎన్నో చూస్తుంటామన్నారు. ఈ సంఘటనకు సంబంధించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గానీ, భారతిరెడ్డికి గానీ ఎలాంటి సంబంధం లేదన్నారు. ఒకవైపు వివరణ ఇస్తున్నా వారి వివరణను పరిగణలోకి తీసుకోకుండా తప్పు పట్టడం సరికాదన్నారు. ఒకవైపు కక్ష్య సాధింపులు లేవంటూనే వైఎస్సా ర్సీపీ నేతలపైన, సానుభూతిపరులపైన కక్ష్య సాధింపు చర్యలు చేపడుతూనే ఉన్నారన్నారు. ఇప్పటికైనా ఇటువంటి కక్ష్య సాధింపు చర్యలు టీడీపీ పార్టీ వారు మానుకుంటే మంచిదన్నారు. లేనిపక్షంలో ప్రజల్లో అబాసుపాలు కాక తప్పదని ఎహచ్చరించారు.

## బాక్సింగ్ పోటీలో బంగారు పథకాలు సాధించిన క్రీడాకారులు

**: స్పోర్ట్స్‌క్లబ్ ఛైర్మన్ పస్పిల్ మున్నా**




**ఆత్మకూరు, జూన్10, ప్రభాతవార్త:** జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాక్సి ంగ్ పోటీలో నాలుగు బంగారు పథకాలు సాధించిన కేవికే స్టేడియం క్రీడాకారులను స్పోర్ట్స్‌క్లబ్ ఛైర్మన్ పస్పిల్ మున్నా అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవెలకుంట్లలో జరిగిన బాక్సి ంగ్ చాంపియన్షిప్‌లో ఆత్మకూరు స్టేడియం తరపున బాక్సి ంగ్ శిక్షణ నేర్చుకుంటున్న విద్యార్థులు నాలుగు బంగారు పథకాలు సాధించారన్నారు. యుగందర్ 44కేజి కేటగిరి, మోహన్ క్రిష్ణసాయి 48 కేజి కేటగిరి, శ్రీమన్నారాయణ 55కేజి కేటగిరి, శివకేశావ 35 కేజి కేటగిరిలో పాల్గొన్నారన్నారు. విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయిలో పోటీలో పాల్గొంటారని తెలిపారు. ప్రతి రోజు స్టేడియంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి బంగారు మెడల్స్ సాధించడానికి కృషి చేసిన బాక్సి ంగ్ శిక్షకులు ఉపేంద్రాను అభినందించారు. సహాయ సహకరాలు అందించిన ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో గౌరవ అధ్యక్షులు నాయబ్ సయ్యద్ అసదుల్లా, ఖోఖో శిక్షకులు మహెబుబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు చదువుకునేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

– ఎంపిడిఓ సుమిత్రమ్మ



**పగిడ్యాల, జూన్ 10,ప్రభాతవార్త :**
ఆడపిల్లలు చదువుకునేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలనీ ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ అన్నారు. స్థానిక స్త్రీ శక్తిభవనంలో మంగళవారం కిశోర వికాసము ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుకునేందుకు వారిని ప్రోత్సహించవలసిని అవసరంఎంతైనా వుందన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన అనంతరం వివాహం చేయాలనీ బాల్యవివాహాలు చేయడం చట్ట ప్రకారం నేరమన్నారు. ఆడపిల్లలను అక్రమ రవాణను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఆత్మసంరక్షణ కోసం కరాటే, నైపుణ్యమైన విద్యలు నేర్చుకుని తమంతకు తాము రక్షించుకోవలసిన బాధ్యతవుందన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రము వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యం విషయాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ, అనారోగ్యానికి గురైనప్పుడు నిర్లక్ష్యంచేయరాదన్నారు. బాల్య వివాహల వల్ల అనర్థాలు, బాలికల అక్రమరవాణ, మహిళల ఆరోగ్యవిషయాలపై మహిళలకు బాలికలకు, కిషోర బాలికల తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి బిఎల్. నాగేంద్రయ్య, ఎంఈఓ –2, యర్రం. మురళీమోహన్‌రెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, ఎపిఎం కళావతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శేషమ్మ, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, పొదుపు సంఘాల సమాఖ్య మహిళలు, ఏపి మోడల్‌స్కూల్ విద్యార్థినీలు, కిషోరబాలికల తల్లులు మహిళలు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని, బ్రహ్మణజాతిని కించపరిచే కన్నప్ప సినిమాని బహిస్కరించండి

– బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు వెంకటరామరాజు



**కర్నూలు విద్య, జూన్ 10, ప్రభాతవార్తః**
సనాతన ధర్మాన్ని, హిందూ మత విశ్వాసాలను ఈదేశంలో బ్రతికిస్తున్న బ్రహ్మణ జాతి సాంప్రదాయాన్ని, సంస్కృతులను, అచారాలను, కట్టుబాట్లను అవహేళన చేస్తు కించపరిస్తు అవమానిస్తున్న మంచు ముంచు కుటుంబం. ఈనేపథ్యంలో వారు విదేశి క్రిష్టియన్ బ్రహ్మణులను కించపరుస్తు అవమానిస్తు అవహేళన చేసేవిధంగా పిలక గిలక అనే పాత్రలు పెట్టి బ్రహ్మణజాతులను అవమానించే చిత్రం నిర్మించిన కన్నప్ప సినిమాను బహిస్కరించాలని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు కోరారు. ఈ నేపధ్యంలో బ్రహ్మణ జాతిపై గతంలో దేనికైనా రెడి సినిమాలో గాని, గత మోహన్‌బాబు చి త్రాల్లో గానీ బ్రహ్మణ జాతిని కించపరుస్తు అనేక సన్నివేశాలు, పాటలు పెట్టడం అనేది బ్రహ్మణ జాతిని బ్రహ్మణ స్త్రీలను అవమానపరచడం అనేది ఈ మంచు ముంచు కుటుంబానికి అనవాయితీ. వీరు తెలుగు రాష్ట్రాల్లో దేనికైనా రెడి సినిమాపై అన్నాడు. గుంటూరు కేంద్రంగా బ్రహ్మణుల వ్యతిరేక వివిధ జిల్లాలో ఉన్నస్థానిక రాష్ట్రస్థాయిలో బ్రహ్మణ సంఘాలు రోడ్లపైకి వచ్చి తీవ్రస్థాయిలో రాష్ట్రస్థాయిలో భారీగానిరసన ఉద్యమాలు చేయడం, హైదరాబాద్‌లో మోహన్‌బాబు ఇంటివద్దకు నిరసన తెలియజేయడానికి వెళ్లిన అర్చక పురోహితులపై భౌతిక దాడులు చేసి తప్పుడు కేసులు పెట్టిన ఘనత కూడ ఈమంచు ముంచు కుటుంబానికి దక్కింది. మంచు ముంచు కుటుంబ సినిమాలను బహిష్కరించాల్సిందిగా బ్రహ్మణ సమాజం తరుపున ప్రార్థిస్తున్నాం.

# రాపిడో సేవలు మరింత విస్తృం

**ఆళ్లగడ్డ, జూన్ 10, ప్రభాతవార్తః**
రాపిడో ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాప్ తదితర మెరుగైన మొబిలిటి సేవలు అందిస్తుందని ర్యాపిడో వ్యవస్థాపకుడు, గుంటుపల్లి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 9 మిలియన్లకుపై ఉద్యోగాలు సృష్టిసు ఒదని, విస్తరణతో కొత్తగా లక్ష ఉద్యోగాలు, స్వాతంత్ర్యం, సౌకర్యవంతమైన సంపాదన ఉందని తెలిపారు. నంద్యాల తాడిపత్రి, చిత్తూరు, మదనపల్లె, ఒంగోలుతో పాటు మరో 9 కొత్తనగళ్ళలో బైక్, ట్యాక్స్, ఆటో సేవలు ప్రారంభించిందన్నారు. ప్రజలకు నమ్మదగిన రవణా సేవలు మరింత సులబంగా అందుబాటులోకి తీసుకురావడంతో పాటు తమపట్టణాల్లో చక్కగా ప్రయాణించగలిగే విధానాన్ని మెరుగుపరచడానికి దోహదపడుతుందన్నారు. స్థానికులు రాపిడో యాప్‌పై అధారడుతూ పనికివెళ్లడం, సమీపంలోని ప్రజా రవాణా కేంద్రాలను సులభతరంగా చేరుకునేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు.

# ఉద్దేశపూర్వకంగా జీతం ఆపారు

**ఆదోని రూరల్, జూన్ 10, ప్రభాతవార్త:**
ఆదోని మండలం కపటి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వీరేష్ జీతం ఏప్రిల్ నుండి ఉద్దేశ పూర్వకంగా నిలిపివేశారు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వీరేష్, అన్నారు పంచాయత్ రాజులో మండల ఇన్చార్జిగా ఏఈగా పని చేశానని, తర్వాత రిలీవ్ అయ్యి తన స్థానంలో కొనసాగుతున్నారు, కాకపోతే జాయినింగ్ లెటర్ ఇవ్వాలంటూ తమ జీతం నిలిపేశారని. కపటి గ్రామంలో పని చేస్తూ కేవలం ఇంచార్జి గానే పంచాయత్ ఇన్చార్జిగా ఎ ఈ గా పని చేసి రిలీవ్ అయ్యి తన స్థానంలో కొనసాగడానికి మళ్ళీ కొత్తగా జాయినింగ్ లెటర్ ఎందుకు ఇవ్వాలి, అవసరం లేదు నేను ఉన్న స్థానంలోనే రెగ్యులర్గా కపటి గ్రామంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్గా కొనసాగుతున్నానని అన్నారు. :జాయినింగ్ లెటర్ ఇవ్వలేదు పంచాయతీ కార్యదర్శి నాగమణి. ఇంజనీరింగ్ అసిస్టెంట్ వీరేష్ జీతం విషయమై పంచాయతీ కార్యదర్శులు వివరణ కోరగా కపటి గ్రామంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న వీరేష్ విధుల్లో జాయిన్ అయినట్లు నాకు జాయినింగ్ లెటర్ రాలేదని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

# చిరుధాన్యాల పంటలు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం



**పెద్దకడబూరు, జూన్ 10, ప్రభాతవార్త:**
వ్యవసాయ సాగులో చిరుధాన్యాల పంటలు యాజమాన్య పద్ధతులపై రైతులకు శాస్త్రవేత్తలు మంగళవారం మండల పరిధిలో చిన్నకడబూరు గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు కొర్ర సజ్జ జొన్న తదితర పంటలపై రైతులు సాగు సమయంలో పాటించవలసిన పద్ధతులపై వ్యవసాయ శాస్త్రవేత్త స్వర్ణ రైతులకు వివరించారు అలాగే పంటల సస్యరక్షణ గురించి అవగాహన కల్పించారు డాక్టర్ శ్రీ చందన బనవాసి కృషి విజ్ఞాన్ వారు రైతులకు అందిస్తున్న సేవలు గురించి అధిక దిగుబడి నిచ్చే కొర్ర విత్తనాల గురించి తెలిపారు భూసర పక్షుల గురించి తెలియజేశారు వ్యవసాయ సిబ్బంది ఇచ్చే సూచన సలహాలు పరిగణలోకి తీసుకొని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనసూయమ్మ నాగరాజు టిడిపి నాయకులు ఎంజి నరసన్న కలగట్ల లక్ష్మన్న అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# శ్రీనివాసరావు కృష్ణంరాజు లపై త్రీ టౌన్ లో కేసు నమోదు



**కర్నూల్ హాస్పిటల్, జూన్ 10, ప్రభాతవార్త:**
ఈ రోజు కర్నూలు లో భారీ గా మహిళలు తరలి వచ్చి సాక్షి టీవీ డిబేట్ లో మహిళల గురించి తప్పుడు మాటలు మాట్లాడిన శ్రీనివాస రావు కృష్ణం రాజు మరియు సాక్షి టీవీ మరియు పేపరు పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిరసిస్తూ కర్నూలు లోని ధర్నా చౌక్ నుండి కలెక్టరు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు షేక్ ముంతాజ్ మాట్లాడుతూ ఇట్లాంటి డెబిట్లు ఇంకొకసారి జరగకుండా ఇలాంటి వారిపై మహిళలను కించపరిచే వారిపై కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా కోరుతూ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ది। కి కంప్లైంట్ ఇవ్వడము జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్ సంజీవ్ లక్ష్మి మారుతి శర్మ రాజ్య లక్ష్మి రమణమ్మ గారు మున్నీ శాంతమ్మ గారు విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై కిశోరబాలికలు, తల్లిదండ్రులకు అవగాహన



**రుద్రవరం, జూన్ 10, ప్రభాతవార్త:**
మండలంలోని కోటకొండ గ్రామపంచాయతీలోని చెంచుగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం కిసోర వికాసం సెలవుల కార్యక్రమాల్లో భాగంగా కిశోరబాలికలు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా బాల్యవివాహాల నిర్మూలన చట్టాలు, విద్య,హెల్త్‌ఫుడ్, రుతుక్రమం జాగ్రత్తలు, హక్కుల గురించి అవగాహన కల్పించారు. అలాగే తల్లులు, కిశోరబాలికలతో యోగసనాలు చేయించి ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కిశోరబాలికలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలపంచుకున్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. బాల్యవివాహాల రహిత గ్రామంగా చేసే బాధ్యత మనందరిపై ఉందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి సూచించారు. అంగన్‌వాడీ పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీకేంద్రాలకు పంపాలని అవగాహన కల్పించారు. సమావేశంలో సచివాలయ పంచాయతీ సెక్రటరీ, పొదుపు విఓఎ, ఎన్ఎం, సచివాలయ వెల్ఫేర్ అసిసెట ంట్, డిజిటల్ అసిస్టెంట్ , అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొనా న్నరు.

# డిప్యూటీ తహశిల్దార్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

**మంత్రాలయం,జూన్ 10,ప్రభాతవార్త:**
మంత్రాలయం తహశిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఇంఛార్జ్ డిప్యూటీ తహశిల్దార్ గురురాజారావుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు అడ్వకేట్ విజయ్‌కుమార్ మంగళవారం విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని సౌళహళ్ళి గ్రామంలో ఉన్నపొలం స.నం 19–బి1ఏలో 2.89 ఎకరముల భూమి గ్రామానికి చెందిన హరిజన ముత్తమ్మ అనే మహిళారైతు గత 30 ఏళ్ళుగా సాగుచేసుకుంటూ జీవనం చేస్తున్నారు.అయితే ఈ విషయంపై రాష్ట్ర హైకోర్టులో కేసు నడుస్తోంది.ఈ మహిళా రైతుపొలం సాగుచేసుకోవడానికి ఎవరుకూడా అడ్డురాకూడదాని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది.అయితే డిటి మాత్రంఆపొలంలోకి మీరు వెళ్ళరాదంటూ,వెళితే మీపై కేసులు నమోదు చేస్తామని గత నాలుగురోజులక్రితం బాధిత మహిళా రైతును బెదిరించారు.ఈ విషయంపై న్యాయవాది విజయ్‌కుమార్ తహశిల్దార్ రవితో చర్చించుచుండగా మధ్యలో టిడి గురురాజారావు జోక్యం చేసుకుంటూ న్యాయవాదిపై దురుసుగా మాట్లాడారు.హైకోర్టు ఆదేశాలను ధిక్కరించడానికి వీలులేదంటూ డిటిని ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెబుతూ కార్యాయంలో చిందులువేశారు.అక్కడేవున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు యోబు బాధితులపై చిందులువేయడం సరికాదంటూ డిటికి తెలియజేశారు.హైకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తున్న డిటిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

# చదువుతోనే బాల్య వివాహాలను అరికట్టవచ్చు..

– అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర వికాసంపై సదస్సు..



**కోసిగి, జూన్ 10, ప్రభాతవార్త:**
బాగా చదువుకుంటే బాల్య వివాహాలను అరికట్టవచ్చని ఇందుకు సమిష్టి కృషి అవసరమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మి, కాత్యాయినిలు అనా న్నరు..మంగళవారం కోసిగిలోని 9వ అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర వికాసంపై సదస్సును నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహంజరగాలంటే ప్రతి ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండాలని, అలాగే మగపిల్లవాడికి 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహం చేయాలన్నారు..ఇలా కాకుండా లేత వయసులోనే వివాహం చేస్తే చట్టరీత్య నేరమన్నారు..అనంతరం బాల్య వివాహాలు జరగడం వల్ల కలిగే నష్టాలను వివరించారు..అలాగే ఆసుపత్రి సిబ్బందితో ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి యువరాజు, ఆశవర్కర్ సుజాత,ఎంఎస్‌కేలు, విఓఏలు, అంగన్‌వాడీ టీచర్లు శైలజ, హెప్సిబారాణి, వరలక్ష్మి, లూసమ్మ, దేవి, భీమలింగమ్మ,లత, రాములమ్మ, నాగరత్న, మణి, పద్మ, శశిరేఖ, వెంకటమ్మ, నాగలక్ష్మి, నాగవేణి, జ్యోతి, పద్మ, తదితరులు పాల్గొనా న్నరు.

# బుట్టా ఫౌండేషన్ ఉచిత భోజన కార్యక్రమం విజయవంతం



**ఎమ్మిగనూరు క్రైం, జూన్ 10 ప్రభాతవార్త:**
డీఎస్‌సి పరీక్షల కోసం ఎమ్మిగనూరుకు విచ్చేసిన అభ్యర్థుల కోసం ఎమ్మిగనూరు వైసిపి పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత భోజన కార్యక్రమం మూడవ రోజుకు చేరుకొని విజయవంతంగా ముగిసింది. ఈకార్యక్రమంలో మునిసిపల్ వైస్ ఛైర్మన్, వైసిపి యువజన విభాగా అధ్యక్షుడు డి.నజీర్ అహమ్మద్ పాల్గొని అభ్యర్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుట్టా శివ నీలకంతప్ప విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని చేపట్టిన ఈకార్యక్రమం ఎంతో మందికి శక్తినిస్తోందన్నారు. చదువుపై పూర్తి దృష్టి సారించేందుకు ఈ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. అభ్యర్థులకు బుట్టా ఫౌండేషన్ తరుపున ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈకార్యక్రమంలో మహిళా నాయకురాలు లతారెడ్డి, పామయ్య, నరసిహులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు కిశోర వికాసం ఒక వరం



**జూపాడుబంగ్లా, జూన్ 10 ప్రభాతవార్త:**
పాఠశాలలు క్రమశిక్షణకు తొలిమెట్లని, మేదజాశక్తిని పెంపొందించే వేదికలని, కౌమార దశలో ఉన్న బాలికల భవిష్యత్తు నిర్మాణాన్ని తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కిశోర వికాసం వారికి వరంలాంటిదని ఎంపిడిఓ గోపిక ృష్ణ అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం కిశోర వికాసంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ బాలికలకు పాఠశాలల్లో రక్షణ కల్పించే విధంగా కిశోర వికాసం కమీటీలను తిరిగి తీసుకురావడం వారి భద్రతకు శ్రీకారం చుట్టినట్లైందన్నారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ విజయలక్ష్మమ్మ మాట్లాడుతూ యుక్త వయస్సులో ఉండే అమ్మాయిలకు ఉన్నత విద్య అభ్యసించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించే విధంగా భాద్యతగా తీసుకొని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. బాల్యవివాహాలు చేయడం వల్ల మానసికంగా, శారీరకంగా సామర్థ్యం ఉండదని తత్ఫలితంగా కుటుంబ కలహాలు, గొడువలకు దారితీసి కుటుంబాలు చిన్నాభినం అవుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఏపిఎం అంబమ్మ మాట్లాడుతూ కౌమార దశలో పెరుగుదల చాలా వేగంగా ఉంటుందని, పెద్దయ్యాక బరువు పెరుగుతారని, జీవితంలో అన్ని దశల కంటే ఈ దశలో చలాకీగా ఆడుతూ,పాడుతూ, పరుగులు తీస్తూ, గంతులు వేస్తూ చురుకగా ఉంటారన్నారు. ఆరోగ్యంగా ఉండటానికి అవసరమైయ్యే ఫోషక పదార్థాల ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నిర్మలమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మునిసిపల్ కార్మికులకు వైసిపి యువజన అధ్యక్షుడు నజీర్ అహమ్మద్ సంఘీబావం..!



**ఎమ్మిగనూరు క్రైం, జూన్ 10 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు మునిపిల్ పరిధిలో గత 25 ఏళ్లకుపై ప్రభుత్వానికి అంకితభావంతో సేవలందిస్తున్న కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం నిరవధిక సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. కనీస వేతనాలు, పదవి విరమణ హక్కులు, సంక్షేమ పథకాలు, కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్దీకరణ తదితర అంశాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం కార్మికులను ఆందోళనలోకి నెట్టిందని మునిసిపల్ వైస్ ఛైర్మన్, వైసిపి యువజన అధ్యక్షుడు నజీర్ అహమ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మునిసిపల్ కార్యాలయం ముందు నిర్వహించిన కార్మికుల పోరాటినికి వైసిపి యువజన అధ్యక్షుడు నజీర్ అహమ్మద్ సంఘీభావం తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టౌన్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ కొమ్ముురాజు, మునిసిపల్ కార్మికులు పాల్గోన్నారు.

# న్యాయ వ్యవస్థపై పూర్తి విశ్వాసం వుంది

– విబిపిఎస్ నాయకులు రాంభీంనాయుడు



**మంత్రాలయం,జూన్ 10,ప్రభాతవార్త:**
వాల్మీకులైన మాకు న్యాయ వ్యవస్థపై పూర్తి నమ్మకం వుందని విబిపిఎస్ రాష్ట్రఅధ్యక్షులు రాంభీంనాయుడు అన్నారు.మంగళవారం స్థానిక మంత్రాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 4వ తారీఖున మాలపల్లిలో జరిగిన అడ్వకేట్ గురురాజారావు, మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య గొడవ కేవలం ఇరువర్గాల గొడవ మాత్రమే అన్నారు.అయితే గురురాజారావు ఈ గొడవను న్యాయ వ్యవస్థకు అంటగట్టడం చాలా దారుణమన్నారు.ఈ గొడవపై బార్ అసోసియేషన్‌లో తీర్మానం చేయడం,న్యాయవాదులు ఆందోళనలు చేయడం మంచిది కాదన్నారు. వీరిమధ్య గతకొద్ది సంవత్సరాలుగా వివిధ రకాల గొడవలు,వివాదాలు ఉన్నాయన్నారు.ఈ విషయంపై త్వరలోనే బార్ అసోసియేషన్ సభ్యులను కలుస్తామన్నారు.కావున మాకుఎప్పుడు న్యాయ వ్యవస్థను కించపరచాలనే ఉద్దేశం తమకు లేదన్నారు,ఈ కార్యక్రమంలో విబిపిఎస్ వాల్మీకులు వరదరాజులు,డిసి తిమ్మప్ప, వెంకటేష్ , నాగేష్, నరసింహులు, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర సాధనతోనే క్రీడలలో విజయం సాధ్యం

– డాక్టర్ రవికృష్ణ



**నంద్యాల టెక్కె, 10 జూన్, ప్రభాతవార్త:**
నిరంతర సాధనతోనే క్రీడలలో విజయం సాధ్యమని ఐఎంఏ మాజీ అధ్యక్షులు, కర్నూలు ఉమ్మడి జిల్లా ఒలంపిక్ కమిటీ మాజీ ఛైర్మెన్ డాక్టర్ జి.రవికృష్ణ తెలిపారు. నంద్యాల జిల్లా కోవెలకుంట్లలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్ నిర్వహణలో ఆదివారం నిర్వహించిన సబ్ జూనియర్ జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీల్లో నంద్యాల పట్టణ క్రీడాకారులు ప్రతిభ చూపి 11 పతకాలు సాధించారు. నంద్యాల పట్టణంలోని క్రీడా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పతకాలు సాధించిన విజేతలకు డాక్టర్ రవికృష్ణ జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షకులు సర్దార్ షానవాజ్ ఖాన్ ఆధ్వర్యంలో క్రీడాకారులు బాక్సింగ్‌లో చక్కటి తర్ఫీదు పొంది పోటీల్లో పతకాలు సాధించారన్నారు. సబ్ జూనియర్ జిల్లా స్థాయి విజేతలు రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించి నంద్యాల జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మహబూబుబాషా, ఫయాజుద్దీన్‌కు బాక్సింగ్ క్రీడకు సహకారం అందిస్తామని ఈసందర్భంగా ప్రకటించారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్‌తో పాటు ఎంపీవీ.రమణయ్య, డీసీపీ.శర్మ, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లు దాటిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**పగిడ్యాల, జూన్ 10, ప్రభాతవార్త :**



ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనీ పిల్లల తల్లిదండ్రులను అంగన్వాడీ టీచర్లు కోరారు. పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో మంగళవారం అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో " అంగన్వాడీ బడి పిలుస్తోంది " కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ స్కూల్‌కి పంపించాలన్నారు. పిల్లలకు ఆట, పాట, మాట, కథ సృజనాత్మకత ద్వారా విద్యను అందిస్తామనీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పురవీదులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సాజిధాబీ, నారాయణమ్మ, జి,భారతి, కె.నాగమణి.సుధామణి, పాల్గొన్నారు.

# ఆదోని పురపాలకంలో కాంట్రాక్ట్ పోస్టులకు లక్షల్లో బేరం..?

## ఒక ఔట్సోర్సింగ్ పోస్ట్ కు మూడు నుండి నాలుగు లక్షలు..!?

**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటికీ ఆదోని మున్సిపాలిటీలో మాత్రం వైకాపా కౌన్సిలర్లదే పై చేయి. పట్టుబట్టి అవిశ్వాసం పెట్టి తమకు అనుకూలంగా లేని చైర్పర్సన్ శాంతను దింపి తమకు అనుకూలంగా ఉండే చైర్పర్సన్ను ఎన్నుకొని తాము ఆడిందే ఆట తాము పాడింది పాటగా ఆదోనిలో వైసిపి కౌన్సిలర్ల తీరు ఉందని చెప్పవచ్చు.**



**ఆదోని జూన్ 10 ప్రభాతవార్త :** గత వారంలో జరిగిన ఆదోని మున్సిపల్ కౌన్సిల్లో ఔట్సోర్సింగ్ పద్ధతిన ఇంజనీరింగ్ సెక్షన్ విభాగంలో 53 మంది కార్మికులను తీసుకునేందుకు కౌన్సిల్ అజెండాలో అంశాన్ని వైకాపా కౌన్సిల్ సభ్యులు తీర్మానం చేయడం జరిగింది. కౌన్సిల్లో అంశం ఆమోదమైనప్పటి నుండి నేటి వరకు ఒక పోస్టుకు మూడు నుండి నాలుగు లక్షల రూపాయలు బేరసారాలు బహిరంగంగా వైసీపీ కౌన్సిలర్లు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు లేక పుట్టిన ఊరిలో చిన్నాచిత ఉద్యోగం చేసుకొని జీవనం సాగించేందుకు కొంతమంది నిరుద్యోగులు ఔట్సోర్సింగ్ ఉద్యోగం కోసం దళారుల చుట్టూ, వైసిపి కౌన్సిలర్ల తిరుగుతూ ముందస్తు డబ్బులు ఇస్తేనే మీకు ఉద్యోగం కన్ఫామ్ చేస్తామని కొంతమంది నాయకులు చెబుతుండడంతో గతిలేక నిరుద్యోగంతో విసిగిపోయి ఉపాధి కోసం ఈ ఉద్యోగాలకు ఫ్యూ కట్టారనీ చెప్పవచ్చు. ఆలీ లేదు సోలి లేదు కొడుకు పేరు సోమలింగం అన్నచందంగా కొంతమంది వైసిపి కౌన్సిలర్లు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మున్సిపల్ చైర్ పర్సన్ కార్యాలయంలోనే వీర సారాలు చేస్తున్నట్లు విమర్శలు తలెత్తుతు బహిరంగంగా ఆరోపణలు వస్తున్నాయి. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి పథకాలు అందించి ఈసారి ఎన్నికల్లో ఆదోనిలో భారీ మెజారిటీతో గెలుస్తారని నమ్మకంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి నమ్మకాన్ని పార్టీ నమ్మకాన్ని అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్న వారి నుండే ఓడిపోయినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎన్నికలు జరిగి ఏడాది అయినప్పటికీ ఆదోని మున్సిపల్ కౌన్సిల్ మాత్రం వైసిపి కలుసులను ఉంది. ఇప్పటికి కూడా కొంతమంది డబ్బే ధ్యేయంగా పెట్టుకొని నిరుద్యోగులను ఆసరాగా చేసుకుని అవినీతికి పాల్పడుతున్నప్పటికీ కూడా మాజీ ఎమ్మెల్యే పార్టీ పెద్దలు జోక్యం చేసుకోవాలని పనులు వైసిపి నాయకులే చర్చించుకోవడం విశేషమని చెప్పవచ్చు. పార్టీకి చెడ్డపేరు వచ్చే వారిని ఉపేక్షయించేది లేదని పలుమార్లు మాజీ ఎమ్మెల్యే బహిరంగంగా ఆవేదన గురవుతూ చెప్పడం జరిగింది. ఇప్పటికైనా పార్టీ పెద్దలు ఆదోని మున్సిపల్ కౌన్సిల్లో జరుగుతున్న విషయాలను గమనించి డబ్బు సంపాదన ధ్యేయంగా పెట్టుకున్న నాయకులను హెచ్చరించి తమ పార్టీ యొక్క ఉనికిని కాపాడుకోవాలని కరుణ కట్టిన వైకాపా నేతలు చర్చించుకుంటూ బాధను వెళ్ళగక్క లేని స్థితిలో ఉన్నట్లు సమాచారం.

# రేనాటి రైతుల పౌరుషానికి ప్రతీకలు వృషభరాజులు



**దొర్నిపాడు. జూన్ 10,ప్రభాతవార్త** రాయలసీమ రైతుల పౌరుషానికి వృషభరాజులు ప్రతీకలుగా నిలుస్తాయని తెలుగు దేశం పార్టి యువ నాయకుడుభూమా జగత్విఖ్యాత్రెడ్డి అన్నారు. గత రెండు రోజులుగా డబ్బు గోవిందిన్నె మూల పెద్ద జాతర ఉత్సావాలు నిర్వహించారు. ఈఉత్సవాలకు రాయలసీమలోని జిల్లాల అన్నింటి నుండే కాకుండా తెలంగాణ, తమిళనాడు కర్నాటక రాష్ట్రాలనుండి బారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మూడవ రోజు మంగళవారము ఉత్సవాల సందర్భముగా వృషభరాజుల పోటీలను నిర్వహించారు. ఈపోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎండ్ల జతలు పాల్గొన్నాయి ఈ పోటీలను ఆళ్లగడ్డ తెలుగు దేశం పార్టి యువనాయకులు భూమా జగత్ విఖ్యాత్రెడ్డి ప్రారంబించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ ఈ పోటీలు సీమ రైతుల పౌరుషానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. అనంతరము విజేతలుగా నిలిచి మొదటి బహుమతి సాదించిన ఎడ్ల జతలకురూ 150000నగదును అందించారు. అనంతరము భూమా జన్మభూమి డబ్బుకొత్తపల్లె కావడముతో అక్కడున్న భూమా కుటుంబ సభ్యులను, కార్యకర్తలను జగత్ పేరు పేరున పలుకరిస్తు ముందుకు సాగుతుండగా తమ ప్రియమైన నాయకుడు స్వర్గీయ భూమా నాగిరెడ్డి ఏకైన కుమారుడైన జగత్ విఖ్యాత్రెడ్డి చూడటానికి పలుకరించడానాకి అయనతో కరచాలణము చేయడానికి స్త్రీ,పురుషులు ఏకబ్రాకారు.దీనితో జగత్ విసుగుకోకుండా వారందరితో మమేకమైన్నారు. ఈకార్యక్రమంలో చికెపల్లె రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేపు నంద్యాలకు ఏపి పిసిసి చీఫ్ వైయస్ షర్మిల రాక



**నంద్యాల, జూన్ 10,ప్రభాతవార్తప్రతినిధి** అంద్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టి చీఫ్ వైయస్ షర్మిల నంద్యాలకు వస్తున్నట్లు బనగానపల్లె కాంగ్రెస్ పార్టి బాద్యుడు బాలుయాదవ్ చెప్పారు. మంగలవారం అయన ప్రబాతవార్త ప్రతినిధితో పోన్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడిన పిదప సూపర్ సిక్స్ పథకాలు కనిపించడము లేదని ఒక్క పించనులు పంపిణీ తప్ప మిగతా ఐదు పథకాలు గాలిలో దీపముగా మారాయని అరోపించారు. ముఖ్యంగా తల్లి వందనము పథకము ఎక్కడ ఉందో ఇంత వరకు జాడ కనిపించడము లేదని అలాగు అన్నదాతకు రైతు భరోసా కూడా నేటికి అమలు కాలేదన్నారు. ఖరీఫ్ సీజన్ అరంభమైన దాదాపు 20 రోజులకు పైగా అయిందని రైతులకు పెట్టుబడి సాయం కింద సహాయం చేస్తామని నాడు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన ప్రభుత్వం పించను తప్ప మిగతా పథకాలు గాలిలో వేలాడుతున్నాయని అరోపించారు. వీటిపై ప్రజలకు వివరించాడానికి పిసిసి అద్యక్షరాలు వైయస్ షర్మిలమ్మ రేపు నంద్యాలకు వస్తున్నారని చెప్పారు. ఈ బహిరంగ సభకు బనగానపల్లె నియోజక వర్గం నుండి బారీగా జనసమీకరణ చేస్తునా న్నమని చెప్పారు. ప్రతి ఒక్క షర్మిలమ్మ సభకు హాజరు కావాలని అయన పిలుపు నిచ్చారు.

# పవన్ జయహో..!

**: రూ.50లక్షల నిధులు మంజూరు పట్ల సర్వత్రా హర్షం**
**: జిల్లాలోనే రోల్మోడల్గా తీర్చిదిద్దుతా**
**: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**నందికొట్కూరుటౌన్, జూన్ 10, ప్రభాతవార్త :** నందికొట్కూరు మండలంలోని కొణిదేల గ్రామానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన ట్రస్టు నుంచి రూ.50లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల తెదేపా నాయకులు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తూ పవన్ జయహో అంటున్నారు. ఈమేరకు మంగళవారం నందికొట్కూరు మార్కెట్యార్డులో నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట ప్రకారం కొణిదేల గ్రామానికి తన సొంత ట్రస్టు నుంచి రూ.50లక్షలను మంజూరు చేయడం అభినందనీయమన్నారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధించాక పవన్కళ్యాణ్ను కలిసి 2019 సంవత్సరంలో నందికొట్కూరు మండలంలోని కొణిదేల గ్రామాన్ని సందర్శించారని, తన ఇంటి పేరున ఉన్న గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చారనే విషయం తాను గుర్తు చేశానన్నారు. ఇటీవల కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా కూడా పవన్ కళ్యాణ్తో ఇదే విషయం ప్రస్తావనకు వచ్చిందన్నారు. పర్యటన ముగిసిన వెంటనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొణిదేల గ్రామానికి మంచినీటి సమస్య పరిష్కారం కోసం రూ.50లక్షలు జిల్లా కలెక్టర్కు పంపడం జరిగిందన్నారు. మంత్రిగా అన్ని గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూనే కొణిదేల గ్రామానికి ప్రత్యేకంగా రూ.50లక్షలు తన సొంత ట్రస్టు నుంచి మంజూరు చేసి పవన్ కళ్యాణ్ ఉదారత చాటుకున్నారన్నారు. ఈ నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసి గ్రామంలో చేపట్టబోయే మంచినీటి పథకం జిల్లాలోనే ఒక రోల్ మోడల్గా తీర్చిదిద్దుతానన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో అస్తవ్యస్థంగా ఉన్న రోడ్ల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే ఈ పనులు ప్రారంభిస్తామన్నారు. నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక గ్రామానికి రూ.50లక్షలు మంజూరు చేయడం హర్షణీయమని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న ఈ నిర్ణయంతో అయనకు ప్రజల సంక్షేమం పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అదేశాల మేరకు నందికొట్కూరు నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్యార్డు చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి, మిడుతూరు మండల తెదేపా కన్వీనర్ కాతా రమేష్రెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యాలపై సిబ్బంది ప్రత్యే శ్రద్ధ వహించాలి:ఈఓ





**శ్రీశైలంప్రాజెక్టు,జూన్10,ప్రబాతవార్త** శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థమై వచ్చే భక్తుల సౌకర్యాలపై దేవస్థానం సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు సూచించారు. మంగళవారంనాడు పరిపాలన భవన సమవేశ మందిరంలో పాలనపరమైన అంశలపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈక్రమంలోనే సిబ్బంది అందరు కూడా నిరంతరం శ్రమిస్తూ విదులపట్ల అప్రమత్తంగా ఉండలన్నారు.భక్తులకు అందించే అన్నప్రసాద వితరణ వంటకాలన్ని రుచికరంగా ఉండాలని,ప్రతి వంటకం కూడా ప్రతి భక్తుడికి అందేవిధంగా సంబం దిత అధికారులు పర్యవేక్షిస్తుండన్నారు.భక్తుల రద్ధికి అనుగుణంగా ఆయా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఇంజనీరింగు విబాగం వారు తగు ప్రణాళికలు రూపోందించలన్నారు. అయా పనులకు ప్రతిపాధనలను సిద్ధం చేయలన్నారు.ఈ సమావేశంలో డిఈఓ ఆర్.రమణమ్మ,ఈఈలు మురళీబాలకృష్ణ, నరసింహరెడ్డి,అన్ని విబాగాల యూనిట్ అదికారులు,పర్యవేక్షకులు, ఇంచార్జి డిఈ, ఏఈఈలు తదితరులు పాల్గోనా న్నరు.

# అభివృద్ధి లేనప్పుడు కౌన్సిలర్ పదవి ఎందుకు..?



**ఆదోని జూన్ 10 ప్రభాతవార్త :** నేనున్న వార్డులో అభివృద్ధి చేయకపోతే నేను కౌన్సిలర్ గా ఎందుకు కొనసాగాలని 29 వ వార్డు కౌన్సిలర్ బాలాజీ రాజీనామా చేశానని అన్నారు మంగళవారం జరిగిన కౌన్సిలర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 4న నేను చేసిన రాజీనామాకు కట్టుబడి ఉన్నానని కాలిని పైపులైన్లు డ్రైనేజీ వివిధ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కృష్ణను అడిగితే కౌన్సిలర్ అని చూడకుండా కించపరిచే విధంగా మాట్లాడాలని నా వార్డులో అభివృద్ధి చేయలేకున్నప్పుడు నేను కౌన్సిలర్ ఎందుకని రాజీనామా చేశానని నేను ఇచ్చిన రాజీనామా పత్రాన్ని కౌన్సిల్లో ఆమోదించాలని చైర్ పర్సన్ లోకేశ్వరుని కోరారు అదేవిధంగా నేను రాజీనామా చేసింది కౌన్సిలర్ కు మాత్రమే కానీ వైసీపీ పార్టీలోనే కొనసాగుతానని అన్నారు

# రోజు రోజుకు మహిళలపై దాడులు, అత్యాచారాలు

**- మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**




**కర్నూలు విద్య, జూన్ 10, ప్రభాతవార్తః** కూటమి ప్రభుత్వంలో రోజు రోజుకు మహిళలపై దాడులు, అత్యాచారాలు ఎక్కువ అయ్యాయని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు జరిగిన ర్యాలీలో పాల్గొని అంబేద్కర్కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అసాంఘిక శక్తులు మహిళలు, బాలికలపై విచ్చలవిడిగా అత్యాచారాలకు పాల్పడుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న టిడిపి కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మరో వైపు మహిళల భద్రత, గౌరవం, ఆత్మాభిమానం అంటూ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకుయత్నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ అంతాట భితావహ పరిస్థితులు తీవ్ర అందోళన కలిస్తున్నాయన్నారు. వాటిని కట్టడిచేయడం చేతగాని చంద్రబాబు ప్రభుత్వం ఏవరో ప్రైవేట్ చేసిన అనుచిత వ్యాఖ్యాలను ప్రతిపక్షపార్టీకి అపాదిస్తు దృష్టచారానికి తెగబడుతోంది. తమ ఏడాది పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ రాజకీయ కుట్రలకు తెగిస్తోంది. రాష్ట్రంలో రోజు రోజుకు దిగజారుతున్న మహిళల భద్రత తీవ్ర అందోళన కలిగిస్తుందన్నారు. బాలికలు, మహిళలపై అత్యాచారాలతో రాష్ట్రం హోదలిపోతుంది. దేశంలో ఏ రాష్ట్రంలోని రీతిలో ఆంధ్రప్రదేశ్లో అత్యాచారాల పర్వం యావత్ దేశాన్ని భయాభాంత్రులకు గురిచేస్తోంది. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ఇప్పటి వరకు ఏకంగా 188 మంది బాలికలు, మహిళలపై అత్యాచారలకు జరపడానికి దిగజారుతుంది. ఇందులో అత్యాచారం, అఫైహత్యకు గురైన వారు 15 మంది ఉన్నారు. మరో 9 మంది బాలికలు, మహిళలు అనుమానస ప్రదంగా మృతిచెందారన్నారు. ఈ రాయల్లో కర్నూలు జిల్లా మహిళ అధ్యక్షురాలు అల్లూరు శశికళ, కర్నూలు డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లకు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై రైతులకు విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**- కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**



**కోడుమూరు,జూన్ 10, ప్రభాతవార్త ః** ఖరీఫ్ సీజన్లో సాగు చేసుకునే రైతులకు కూటమి ప్రభుత్వం 40 శాతం సబ్సిడీపై అందించే విత్తన పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక వ్యవసాయ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యేల బొగ్గుల దస్తగిరి చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన రైతులనుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల ప్రయోజనాల కోసం కోట్లాది రూపాయలను వ్యయం చేస్తున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు కూటమి ప్రభుత్వం ఆశించిన మేరకు గిట్టుబాటు ధరలను కల్పిస్తుందన్నారు. గతంలో రైతులకు విత్తన పంపిణీని అరకొరగా అందించేదన్నారు. నేడు కూటమి ప్రభుత్వం విత్తన పంపిణీల్లో సాగు అవసరమయ్యే విత్తనాలను సమృద్ధిగా అందిస్తుందనే, అందుకే ఈ విషయంపై రైతులు అపోహలకు లోనుకావద్దని సూచించారు. అంతే గాక కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే రైతు సుఖీభవ పథకాన్ని త్వరలో ప్రారంభించేందుకు సర్వసిద్ధం చేసిందన్నారు. కోడుమూరు మండలంలో ఈ పథకం కింద 16వేల మందికి పథకం అందించేందుకు జాబితాను సిద్ధం చేశామన్నారు. అదే విధంగా గతంలో రైతులకు భూసార పరీక్షలు చేయించుకోవాలంటే కర్నూలుకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవని, నేడు అలాంటి ఇబ్బందులేకుండా స్థానిక రైతు భరోసా కేంద్రాలల్లోనే మట్టి నమూనా పరీక్షలు చేసుకునే సౌకర్యాలను కల్పించందిన గుర్తు చేశారు. రైతులకు వ్యవసాయంతో పాటు ఉద్యానవనశాఖ నుంచి కూడా రైతులు సాగు చేసుకునేందుకు సబ్సిడీతో ప్రభుత్వం సహాయం అందిస్తోందన్నారు. వంద శాతం సబ్సిడీతో పండ్లతోటల అభివృద్ధి,శీతల గోదాముల ఏర్పాటుతో పాటు, మినీ ట్రాక్టర్లకు సబ్సిడీతో కూటమి ప్రభుత్వం అందిస్తోందని, వీటిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల నుంచి వచ్చిన రైతులకు వేరుశనగ,కంది,కొర్ర విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు వ్యవసాయ అధికారులు సాలురెడ్డి, రవిప్రకాష్,స్థానిక టీడీపీ శ్రేణులు గోపాల్నాయుడు,గంగాధర్ నాయుడు,బడెసా గౌడ్,రవీంద్రగౌడ్,మాల మునుస్వామి,వర్కూరు క్రిష్ణ,బ్రిటీష్రాముడు, శంకర్రెడ్డి, రామక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయరహదారి నాణ్యతను పరిశీలించిన మంత్రి బిసి



**నంద్యాల, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి** గిద్దలూరు-నంద్యాల ఘాట్రోడ్డు మార్గంలో జాతీయరహదారి 544(డి) మరమ్మత్తు పనులను మంగళవారం రాష్ట్రరోడ్లు,భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో రహదారి వ్యవస్థను పటిష్టం చేసేందుకు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కృషి చేస్తుదని మంత్రి తెలిపారు.

# కొణిదేల గ్రామ అభివృద్ధికి పవన్ కళ్యాణ్ సొంతనిధులు


**-పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించిన కలెక్టర్**



**నంద్యాల, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి** నందికొట్కూరు మండలంలోని కొణిదెల గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్కళ్యాణ్ తనవంతుగా రూ.50లక్షల సొంత నిధులను మంజూరుచేసినట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి, కలెక్టరేట్ పాలన అధికారి, సెక్షన్ సూపరిండెంట్లకు చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ నిధులకు సంబంధించి సకాలంలో పనులు పూర్తిచేయాలని కలెక్టర్ అదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నందికొట్కూరు ఎంఎల్ఏ రాష్ట్రఉపముఖ్యమంత్రిని కోరడంతో ఆయన స్పందించి గ్రామాభివృద్ధికి ఇచ్చిన హామీమేరకు రూ. 50లక్షల సొంతనిధులు మంజూరుచేశారన్నారు. ఈ నిధులతో గ్రామానికి పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా యంత్రాంగం కృషిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు గ్రామంలో 20కెఎల్, 60కెఎల్. ఓహెచ్ఆర్, (ఓవర్ హెడ్ రిజర్వాయరు) ట్యాంకులు చాలా పాతవిగా ఉండటం, వాటి నిర్వహణ కష్టంగా మారడం వల్ల నీటిసమస్యలు ఉత్పన్నమవుతున్నట్లు నివేదించారన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సింగల్ విలేజ్ స్కీం క్రింద 90కెఎల్ సామర్థ్యం గల ఓహెచ్ఆర్ ట్యాంకు ఏర్పాటుచేయడమే కాకుండ గ్రామంలో రోడ్లు, డ్రైనేజి, త్రాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు, తదితర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించారన్నారు. నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు నాలుగునెలలలోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా పూడిచెర్ల గ్రామంలో ఫారంపాండ్స్ నిర్మాణ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అనంతరం నందికొట్కూరు ఎంఎల్ఏ వినతిపై స్పందించిన పవన్కళ్యాణ్ తన ఇంటిపేరుతో ఉన్న గ్రామాభివృద్ధికి ముందుకు వచ్చారన్నారు. ఇది ప్రేరణగా నిలిచే అవకాశముందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, ఎఓ రవికుమార్, సెక్షన్ సూపరిండెంట్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# రాయపు శ్రీధర్రెడ్డి మాతృమూర్తి ప్రమీలమ్మ పార్థివదేహానికి నివాళ్ళు

**- నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎంఎల్ఏ గిత్త జయసూర్య సంతాపం**



**పగిడ్యాల, జూన్ 10, ప్రభాతవార్త** ఏపి బిసీ వేల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ రాయపు శ్రీధర్ రెడ్డి మాతృమూర్తి, పగిడ్యాల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సీనియర్ రాజకీయ నాయకులు కీ.శే. రాయపు గోపాల్రెడ్డి సతీమణి రాయపు ప్రమీలమ్మ పార్థివదేహాన్ని సందర్శించిన నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి , ఎంఎల్ఏ జయసూర్య , బిజెపి సీనియర్ నాయకులు చల్లా దామోదరెడ్డి పూలమాలలువేసి నివాళ్ళు అర్పించారు. మృతి చెందిన సమాచారం తెలియడంతో మాండ్ర శివానందరెడ్డి, ఎంఎల్ఏ గిత్త జయసూర్య, బిజెపి నాయకులు చల్లా దామోదరెడ్డి మంగళవారం పగిడ్యాలకు చేరుకుని ఏపి బిసీ వేల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ రాయపు శ్రీధర్రెడ్డి కుటుంబసభ్యులను పరమార్శించి రాయపు ప్రమీలమ్మ మృతికి సంతాపం తోపాటు కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఉన్నతమైన కుటుంబంలోపుట్టి రాజకీయ కుటుంబమైన మెట్టినింట్లో జీవనయానం సాదాసీదగా సాగించి పెద్ద చిన్న అనే తేడా లేకుండా కులమతాలకు అతీతంగా అందరిని ఆప్యాయతతో పలరించడంతోపాటు నిరుపేదలకు తమకు తోచిన సహయం అందించే వారని, మంచి తనానికి మారుపేరైన రాయపు ప్రమీలమ్మ అకస్మికంగా మృతి తమను కలిసివేసిందనీ పలువురు విచారం వ్యక్తం చేశారు. అనంతరం కెసి కెనాల్ సమీపంలోని స్మశానవాటికలో రాయపు ప్రమీలమ్మ దహన సంస్కారాలు కుటుంబసభ్యులు, బందువులు నిర్వహించారు. చివరిసారిగా ప్రమీలమ్మకు కన్నీటివీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీరామచంద్రమిషన్ నందికొట్కూరు కోఆర్డినేటర్ రాయపు శివారెడ్డి, చెన్నై విశ్రాంత కస్టమ్స్ కమీషనర్ కౌలూరు వీరభద్రారెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ కౌలూరు మధుసూధనరెడ్డి, అగ్రికల్చర్ విశ్రాంత అధికారి కౌలూరి శివారెడ్డి, డిఎస్పి రాయపు శివారెడ్డి, ఎస్ఆర్బిసి విశ్రాంత సూపరింటెండెంటు రాయపు వెంకటరమణారెడ్డి, రాయపు వెంకట్రామిరెడ్డి, రాయపు రామచంద్రారెడ్డి, నందికొట్కూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ రాయపు సాయిలీల, సత్యసాయి జిల్లా బిసీవేల్ఫేర్ అధికారి రాజేంద్రనాథ్రెడ్డి, నంద్యాల బిసీ వేల్ఫేర్ అధికారి ఓబులేసు, కర్నూలు బిసి వేల్ఫేర్ అధికారి ప్రసూన, బిసి వేల్ఫేర్ అసోసియేషన్ అధికారుల యూనియన్ నాయకులు సత్యనారాయణరాజు, టిడిపి నాయకులు పుల్యాల రాజశేఖరెడ్డి, బొగ్గుల దామోదరెడ్డి, ఒగిలి శ్రీనివాసులు, బొబ్బిటి బాబురెడ్డి, విజయమ్మ, డాక్టర్ సింధు, మాదవి, కట్టమంచి జానార్ధనరెడ్డి, ముచ్చుమర్రి మురళీధరెడ్డి, రాయపు రజని, రాయపు శ్రీనాథ్రెడ్డి, రాయపు సాయినాథ్రెడ్డి, బందువులు, రాజకీయపార్టీలకు కులమతాలకు అతీతంగా పాల్గొన్నారు.

# వినుకొండ హైవేపై ప్రమాదం

**- బాధితులను పరామర్శించిన మంత్రి బిసి**

**నంద్యాల, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి** వినుకొండ హైవే నడిగడ్డ గ్రామసమీపంలో మంగళవారం రెండు మోటారుసైకిళ్లు ఢీకొన్నాయి. ఇదేమార్గంలో వెళ్తున్న రాష్ట్రరోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలికసదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి స్పందించి మానవత్వం చాటుకున్నారు. విజయవాడ నుంచి బనగానపల్లె నియోజకవర్గానికి వస్తున్న మంత్రి మార్గంలో చోటు చేసుకున్న ప్రమాదానికి సంబంధించి బాధితులను పరామర్శించి వివరాలు తెలుసుకుని వారికి అధైర్యపడవద్దని సూచించారు. జాతీయరహదారిలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు అధికమవుతున్నాయని ఎంతో విలువైన ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని వేగం తగ్గించి జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణాలు సాగించాలని మంత్రి సూచించారు.

